


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం,3 మే 2025

8 పేజీలు


## ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

### ఉత్సాహంగా 'నూజివీడు' నుంచి

# అమరావతికి తరలిన ప్రజలు

**- బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి,ఎంపి**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీఅమరావతి పర్యటనకు నూజివీడు నియోజక వర్గం నుంచి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఉత్సహంగా వేలాదిగా తరలి వెళ్లిన నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు. మర్రి బంధ వద్ద నుంచి బస్సులకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,ఎంపీ పుట్టా మహేష్ కుమార్,కొలుసు నితిన్ కృష్ణ. నూజివీడు నియోజకవర్గం నుంచి సుమారు 150 బస్సుల్లో 10 వేల మంది అమరావతిలో జరిగే రాజధాని పనుల ప్రారంభ కార్యక్రమానికి వెళ్తున్న నియోజక వర్గనాయకులు,కార్యకర్తలుప్రజలకోసంతాగునీరు, బిస్కట్లు,అరటిపండ్లు,పులిహోర ఏర్పాటు చేశారు .అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో భారత

- తరువాయి 2లో..



## ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బొలిశెట్టి

అమరావతి/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని పునః ప్రారంభించేందుకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్.

# అమరావతి సభకు ప.గో.జిల్లా నుండి 7,500 మంది

**- 150 బస్సుల్లో తరలిన ప్రజలు - జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పాత బస్టాండ్‌నుండిఅమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమసభకు శుక్రవారం బయలుదేరి వెళ్లే బస్సులను జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి జెండాఊపి ప్రారంభించారు.అమరావతికి ప్రయాణమైన ప్రజలకు జిల్లాకలెక్టర్ పలుజాగ్రత్తలను తెలియజేశారు. బస్సుల లోఅందించడానికిఏర్పాటుచేసినఆహార పదార్థాలను తనిఖీచేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణం కార్యక్రమ సభకు భారతదేశప్రధాని నరేంద్రమోదీ విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలతో 150 బస్సులలో 7,500 మంది ప్రజలు పశ్చిమగోదావరి జిల్లానుండి బయలుదేరి వెళ్లారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈసందర్భంగా బస్సులలో ప్రయాణించే వారి అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా ఆహార పానీయాలు, వైద్య సహాయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బస్సుల్లో ప్రయాణం చేసేవారికి

- తరువాయి 2లో..

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకటేశ్వర స్వామి వారి వైశాఖమాస తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల ఈనెల 7వ తేదీ నుండి 14తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగునని దేవాలయ చైర్మన్ ఎస్వీ సుధాకర్‌రావు తెలిపారు. ఈ మెరకు ఆహ్వాన పత్రికను శుక్రవారం ఉదయం దేవాలయ చైర్మన్ ఎస్ వి సుధాకర్‌రావు,మరియు నివృత్తిరావు,ఆయన అతిధి గృహం లో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈక్రమంలో డిఇఓ బాబురావు, ఏఈఓ నటరాజు వున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు, ప్రాజెక్టులు

**- రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తో శరవేగంగా కార్యక్రమాలు**

**- ప్రధాని మోడీ సభలో తెలుగు,ఇంగ్లీష్‌లో ప్రసంగించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ**






**అమరావతి/ భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు రాష్ట్రాభివృద్ధికి, మౌలికి వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు, ప్రాజక్టులను కేటాయిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర భారీ పరిశ్రమలు, స్టీల్ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ధన్య వాదాలు తెలిపారు.శుక్రవారం రాష్ట్రరాజధాని అమరావతిలో నిర్వహించిన అభివృద్ధి పనుల పున: ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో రూ.58 వేల కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు వచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మెదీకి ధన్యవాదములు తెలిపారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోంన్నారు.రాష్ట్రంలో రైల్వే రంగంలో రూ.74వేలకోట్లు పెట్టు బడులు పెట్టడం జరిగిందన్నారు.అమరావతిని దేశంలోని ప్రధాన నగరాలకు అనుసంధానం చేసేందుకు దాదాపు రూ.2,245 కోట్లతో నూతన రైల్వే లైను నిర్మాణంమరియువిశాఖ రైల్వేజోన్ నిర్మాణం కేంద్ర సహాకారంతోనే సాధ్యమైం దన్నారు. పోలవరం ప్రాజక్టుకు రూ.12,500 కోట్లు,

- తరువాయి 2లో..

## ప్రధానమంత్రిని కలిసిన విప్ నాయకర్



అమరావతి,నరసాపురం, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్,నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రధానమంత్రిని కలిశారు.

# 4లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**– కేంద్ర కార్మిక సంఘాలు**

**– కనీస వేతనం 26వేలు చేయాలని డిమాండ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కాకినాడ జిల్లాలో జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల సన్నాహక సమావేశం కచేరిపేట సిఐటియు కార్యాలయంలో ఎఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చలేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారతదేశంలోని యావత్ కార్మికవర్గం మే 20వ తేదిన సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుకు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని, ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దుచేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ & ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభాల కోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తం లేకుండా భారీగా పాల్గొనడం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మే 3 నుండి 5వ తేదీ లోపు యాజమాన్యాలకు, అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని, మే 7వ తేదీన జిల్లా విస్తృత సమ్మె సదస్సును నిర్వహించాలని, మే 12 లోపు అన్ని మండలాల్లో సదస్సులను పూర్తిచేయాలని, కరపత్రాలు ద్వారా, పోస్టర్ల ద్వారా సమ్మె డిమాండ్లపై కార్మికుల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కార్యాచరణ ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎన్టియుసినాయకులు వి.వి.రమణ, సాయి పాల్గొన్నారు.

# మన దైనందిన ఆహారంలో విటమిన్-సి లభించే పదార్థాలు పుష్కలంగా తీసుకోవాలి- డా. అడ్డాల

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ స్కర్వీ దినోత్సవం సంధర్భంగా ఆ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ స్కర్వీ అనేది విటమిన్–సి లో పం వల్ల వచ్చే ఒక వ్యాధి అని, ఈ వ్యాధి లక్షణాలు అలసట, రక్తస్రా వం, పుండ్లు, దంతాలు ఊడిపోవడం, రక్తహీనత ఉంటాయని, చికిత్స చేయకుండా వదిలేస్తే అది ప్రాణాంతకం కావచ్చని అన్నారు. స్కర్వీతో బాధపడుతున్నవారికి సి విటమిన్ మాత్రల ద్వారా లేదా ఇంట్రావీనస్‌గా విటమిన్ సి సప్లిమెంట్లతో చికిత్స చేయవచ్చని అన్నారు. మన శరీరానికి రోజుకు 40 ఎంజి విటమిన్ సి అవసరం అని, శరీరం దానిని నిల్వ చేయలేనందున దీనిని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవాలని అన్నారు. స్కర్వీని నివారించడానికి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు తినడం చాలా ముఖ్యమని, అవి ఉసిరికాయ, బెల్ పెప్పర్స్, బ్రోకలీ, మిరపకాయలు, జామ, కివిఫ్రూట్ మరియు పార్స్లీ వంటివి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలని, అలాగే నిమ్మకాయలు, నారింజ, బొప్పాయి



మరియు స్ట్రాబెర్రీలలో విటమిన్–సి పుష్కలంగా లభ్యమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా. కార్తీక్, డా. శ్రీవల్లి, డా. యేరూష, భవానీ, ప్రజలు పాల్గొన్నారు.

# ‘కార్మికుల నేస్తం.. మన మంత్రి సుభాష్ అన్న’ ఆడియో సాంగ్ విడుదల

**– సిడి లాంచ్ చేసిన మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు విధాలుగా ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. రామచంద్రపురానికి చెందిన ఓ అభిమాని ఐతే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం –మే డే ను పురస్కరించుకొని మంత్రి సుభాష్ యొక్క గొప్పతనాన్ని, సేవాభావాన్ని వర్ణిస్తూ ఒక పాటను రాసి, తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఎంతో అభిమానంతో చేసిన ఆ వీడియో సాంగ్ ప్రస్తుతం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఆ సీడీ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సిడి తయారు చేసిన అభిమాని, కూటమి పార్టీ నాయకుల సమక్షంలో శుక్రవారం ఆవిష్కరించారు. “కార్మికుల నేస్తం మన మంత్రి సుభాష్ అన్న.. కర్షకుల దోస్తీ మన మంత్రి సుభాష్ అన్న.. కష్టజీవి శ్రమ విలువ తెలిసినవాడు.. చంద్రబాబు ఆశయాలు.. పవన్ అన్న ఆవేశం.. లోకేష్ అన్న అడుగుజాడలు కలబోసి.. రాష్ట్ర పునర్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న నా కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు...” అంటూ సాగిన ఈ పాట ఆద్యాంతం వినసొంపుగా, అర్థవంతంగా ఉంది అంటూ కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంతో పాటు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రచయితను అభినందించారు. రామచంద్రపురం నియోజవర్గంలో ప్రతి కార్మిక సంఘాల్లోనూ ఈ పాట మంచి పాపులర్ అవటం గమనార్హం. మంత్రి సుభాష్ ప్రజలందరితో మమేకమవుతూ.. ఓ కుటుంబ సభ్యుడిగా.. రక్తసంబంధీకుడిలా వ్యవహరిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగిపోతున్నారు. మంత్రి సుభాష్ మానవత్వానికి.. సహాయ గుణానికి.. ప్రేమ, కనికరానికి.. కేరాఫ్ అడ్రస్‌లా మారిపోయారని పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

# ఉత్సాహంగా ‘నూజివీడు’ నుంచి అమరావతికి తరలిన ప్రజలు

**మొదటిపేజి తరువాయి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీచే ప్రారంభం కానున్న అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వామ్యం కావడానికి నూజివీడు,ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల నుంచి వేలాదిగా బయలుదేరి అమరావతి రాజధానికి తరలి వెళ్లిన కూటమి, నాయకులు, కార్యకర్తలు ప్రజలు.

## అమరావతి సభకు ప.గో.జిల్లా నుండి 7,500 మంది

**మొదటిపేజి తరువాయి**

ఎటువంటి అలసట నీరసము రాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అరటి పళ్ళు, జామకాయలు, కేక్స, వాటర్ బాటిల్స్ ప్రతి బస్సులోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరు అందరిని సురక్షితంగా తీసుకుని వెళ్లి, తీసుకురావడానికి ప్రతి బస్సుకు ఒక కోఆర్డినేటర్ ను, మహిళా పోలీస్ ను ఏఎన్ఎం ను నియమించడం జరిగిందన్నారు. సాయంత్రం మూడు గంటలకు జరగనున్న ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సభకు జిల్లా నుండి బయలుదేరి వెళ్లే ప్రజలు అందరూ హాజరై సభను విజయవంత చేసి సురక్షితంగా తిరిగి రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. అమరావతికి బస్సులు బయలుదేరే ముందు జై అమరావతి, జై జై అమరావతి అంటూ ప్రజలు నినాదాలు చేస్తూ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు,ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, రెవెన్యూ, మెప్మా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు, ప్రాజెక్టులు

**మొదటిపేజి తరువాయి**

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,500 కోట్లమేర ఆర్థికసహాయాన్ని అందించడమే కాకుండా పూడి మడకలో రూ.1లక్షా85వేల కోట్లుతో గ్రీన్ హైడ్రోజన్ కేంద్రం,నక్కపల్లిలో బల్కు డ్రగ్ కేంద్రం ఏర్పాటతో పాటు కృష్ణపట్నాన్ని రూ.4,500కోట్లతోపారిశ్రామికి కేంద్రంగా తీర్చిదిద్దే పనులు కేంద్ర సహకారం వల్లే సాధ్యమైందన్నారు. రూ.2,800 కోట్లతో ఓర్వకల్లును, రూ.2,200 కోట్లతో కొప్పర్తిని పారిశ్రామిక కేంద్రాలిగా తీర్చిదిద్దేందుకు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. లక్షలాధి మంది యువతకు ఉద్యోగ అవకాశలు కల్పించే విధంగా రామాయపట్నంలో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ రీఫైనరీని ఏర్పాటుచేయడం జరుగుచున్నదన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులకు వేల కోట్ల నిధులు ఖర్చు పెట్టడం జరుగుచున్నదని, –నర్సాపురం నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బీమవరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.2,400 కోట్లు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. సిఆర్ఎఫ్ పథకం క్రిందం 200 కి.మి. రాష్ట్ర రహదారులు అభివృద్ధి పెద్ద ఎత్తున నిధులను కేంటాయించడం జరిగంన్నారు. ఐఐటి, ఐఐఎం, నిట్ ఎయిమ్స్ , పెట్రోలియం, సెంట్రల్, సెంట్రల్ ట్రైబల్ వర్సిటీలతో పాటు పలు వైద్య కళాశాలలను రాష్ట్రానికి కేటాయించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ మంత్రి విశ్వరూప్‌ను కలిసిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమి తులైన ఇదే జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్‌తో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా వారు ఇరువురు ఒకరి కొకరు అభినందించుకున్నారు. అనంతరం జిల్లాలో ఉన్న సమస్యలపై ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. అంతరం రాబోయే ఎన్నికల్లో పేదల ప్రభుత్వమైనటువంటి వైఎస్ఆర్సిపి నాయకత్వం లోని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ఏకైక లక్ష్యంగా ముందు కొనసాగాలని వారు నిర్ణయించుకున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఉదయ భాస్కర్‌కి దాసరి సేవ రత్న అవార్డు



**యలమంచిలి,మేజర్ న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ ,ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత మండలంలోనికొంతేరు గ్రామానికి చెందిన గుమ్ములూరు ఉదయ భాస్కర రావు, దాసరి సేవ రత్న అవార్డు అందుకున్నారు. దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదు ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన దాసరి ఫిలిం అవార్డు సభలో సినీ నటులు మురళీమోహన్, హీరో సుమన్, సాయి కుమార్, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణచేతుల మీదుగా అవార్డు అందు కున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ,నిర్మాత దిల్ రాజ్, విజయేంద్ర ప్రసాద్, దర్శకులు రేలంగి నరసింహారావు, అనిల్ రావిపూడి, బి గోపాల్, హీరోయిన్ దివ్యవాణి, కోర్టు చలనచిత్ర దర్శకులు నిర్మాతలు నటుడు దర్శకుడు ధనరాజ్, ఇంకా అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ ప్రభు స్వాగతం పలికారు. దాసరి అవార్డు గ్రహీత అయిన ఉదయ భాస్కర్ కి దాసరి సేవ రత్న ఫిలిం అవార్డు రావటం పట్ల పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం వి.ఎ న్ సాంబ శివరావు, ట్రెజరర్ తోట రాం బాబు,ఎ.పి.డబ్ల్యు.జె జిల్లా కోశా దికారి ముత్యాల శ్రీనివాస్ శ్రీనివాస్, పాలకొల్లు ప్రెస్ క్లబ్ మాజీ కోశాధికారి బుంగ ఎర్ర తిరుమలరాజు, సీనియర్ పాత్రికేయులుపి.టి.వెంకటేశ్వర రావు, బిడ్డిగ గోపీ,బండి శ్రీను,ఎం.విజయలాజరస్, కె .గోపాలరావు,మండేల అప్పలరాజు, తాళ్ళ రాఘవ ,తెన్నేటి వెంకటేశ్వరరావు, కర్ర నాయుడు, రాజగోపాల్ బాలాజీ తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మీరా గ్రంథాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నరసాపురం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక మీరా గ్రంథాలయంలో క్రాంతి ఆటో యూనియన్ ఓనర్, డ్రైవర్స్ ప్రెసిడెంట్ యస్ స్టాన్లీ కుమార్ ఆధ్వర్యంలో కార్మిక చట్టం, అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయసేవలు అనే అంశంపై న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు చల్లా దానయ్యనాయుడు, వై. దేవేంద్ర ఫణీకర్ పట్టణ మహిళా సబ్ ఇన్స్పెక్టర్ జయ లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ, అందరూ కార్మిక చట్టం, బాల కార్మికుల చట్టం పై అవగాహన కల్గిఉండాలి, డ్రైవర్లు కు తప్పకుండా లైసెన్స్, ఇన్స్యూరెన్స్ కలిగివుండాలి. మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా శ్రద్ధ వహించాలన్నారు. వార్షిక ఆదాయం 3 లక్షలలోపు ఉన్న వారు ఉచిత న్యాయ సహాయము పొందే అవకాశం ఉందని,వృద్ధ తల్లిదండ్రులను చూడవలసిన బాధ్యత వారి పిల్లలకు ఉంది వారిని చూడకపోతే తల్లితండ్రులు ఆర్డీవో వద్ద అర్జీ చేసుకుని పిల్లల నుండి భరణము పొందవచ్చు అన్ని జులై 5న జరుగు జాతీయ లోకదాలతలను సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. నర్సాపురం టౌన్ ఎస్ఐ సిహెచ్ జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మైనర్ బాలికలు బ్యాగ్‌లు పట్టుకుని ఆటో ప్రయాణం కోసం వస్తే ఆటో డ్రైవర్లు, ఓనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకునేలా పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పిఎల్‌విలు ఎం. విజయకుమార్, బొడ్డు కృష్ణ భగవాన్, నల్లి ప్రతిభారాజీ, బి.శ్యామ్ కుమార్ ఆటో యూనియన్ మెంబర్లు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు నరసాపురం నుండి భారీగా హాజరు




**నరసాపురం, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటున్న అమరావతి పున ప్రారంభ కార్యక్రమానికి నరసాపురం నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గం నుండి 100 కార్లు, 20 బస్సులలో పార్టీ నాయకులు కార్యకర్తలు వెళ్లారు. బస్సులను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు జండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మండల అధ్యక్ష కార్యదర్శులు బూత్ కన్వీనర్లు వార్డు అధ్యక్షులు,వివిధ పదవుల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి : సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరు పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఆందోళనలో భాగంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ ఆపరేషన్ కగారు పేరుతో కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరం జనవరి నుంచి దాదాపు ఇప్పటికీ 400 మంది పైగా ఆదివాసీలను,మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు పేరుతో కాల్చి చంపారని వెంకట్రావు అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైనటువంటి బిజెపి ప్రభుత్వం ఈరోజు రాజ్యాంగాన్ని తూట్లు పొడిస్తూ ఆదివాసి బిడ్డల జీవించేటువంటి హక్కు కాలరాస్తూ మావోయిస్టులు అనే నెపంతో విచారణ పేరుతో ఇళ్ల నుంచి తీసుకెళ్లి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపున మావోయిస్టు పార్టీ వైపు నుంచి శాంతి చర్చలు ప్రతిపాదనలు పదేపదే ప్రభుత్వం ముందు పెడుతున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా స్పందించకుండా ఆపరేషన్ కర్రే గుట్టలు పేరుతో కూంబింగల్ చేస్తూ హెలికాప్టర్ ద్వారా బాంబులు వేస్తూ ఆదివాసీలు లను భయభ్రాంతులకు గురి చేస్తూ బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోనగరప్రధానకార్యదర్శియర్ర శ్రీనివాసరావు, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకినాని.యర్రా శ్రీనివాసరావు, ముంగం అప్పారావు, గడసాల రమణ, మీసాల వెంకటరమణ, దూళ్ళ వీరి నాయుడు, నవుడు నెహ్రూ బాబు, కాకర్ల శ్రీనివాసరావు, పిచ్చియ, కోరాడ అప్పారావు, రాము, బగాధి రమణ, ప్రసాదు, నాగరాజు, ధర్మ, మంగరాజు రాము, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి వెళ్లిన ప్రజలు సురక్షిత ప్రయాణానికి తగిన జాగ్రత్తలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం అమరావతి పర్యటన సందర్భంలో ఏలూరు జిల్లా నుంచి బయలుదేరిన ప్రజల సురక్షిత ప్రయాణానికి, తిరిగి వారిని గమ్యస్థానాలకు తీసుకువెళ్లడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు కలెక్టర్ పర్యవేక్షించారు. జిల్లా నుంచి బయలుదేరిన 300 బస్సులు రాజధాని అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమానికి సురక్షితంగా చేరడం, జిల్లానుండి వెళ్లిన ప్రజలకు ఆహారం, త్రాగునీరు, తదితర ఏర్పాట్లను కమాండ్ కంట్రోల్ రూమ్ సెంటర్ ద్వారా కలెక్టర్ వెట్రిసెల్వి పర్యవేక్షించారు. కార్యక్రమానికి వెళ్లిన జిల్లా ప్రజలు తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేవరకు సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావుతోపాటు పోలీస్,రవాణా, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతికి బస్సుల్లో భారీగా తరలిన ఎన్డిఏ శ్రేణులు



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పునఃనిర్మాణ సభకు ముదినేపల్లి మండలం నుండి ఎన్డీఏ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఎంపీడీవో కార్యాలయ సమీపంలో నుండి వెళ్లిన వాహనాలను టిడిపి కైకలూరు ఇన్చార్జ్ వీరమల్లు నరసింహారావు , పోసిన పాండురంగారావు, కొడాలి వినోద్,చలసాని జగన్మోహన్ రావులు ప్రారంభించారు. మండలంలో పలు గ్రామాల నుండి టీడీపీ ,జనసేన బిజెపి నాయకులు ,కార్యకర్తలు ప్రధాని మోడీ సభకు తరలివెళ్లారు.

## వడాలి గ్రామ సచివాలయానికి 'గురువు'వాటర్ కూలర్ వితరణ



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి గ్రామ సచివాలయానికి గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ గురువు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం కుమారులు అప్పాజీ, రాం బాబు ,నాగమల్లేశ్వరరావు వాటర్ కూలర్‌ను వితరణ చేశారు. ఈ వాటర్ కూలర్‌ను కైకలూరు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ వీర మల్లు నరసింహరావు చేతుల మీదగా అందజేయగా గ్రామ సచి వాలయ కార్యదర్శి యార్లగడ్డ శ్యాంసుందర్ , నక్కా అప్పారావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ చలివేంద్ర ప్రారంభించిన దేశం నేత నాయుడు



**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలోని రుస్తుంబాదకు చెందిన మునగాల సుబ్బరాజు ( బుల్లెట్ రాజు) సౌజన్యంతో పట్టణంలోని బస్ కాంప్లెక్స్ ఎదురుగా అన్న స్మార్ట్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారంఈ చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయాల కోసం రైతుల ఎదురు చూపులు





**భీమడోలు,మేజర్ న్యూస్ :** మండలంలో వరి కోతలు పూర్తయ్యాయి. రెండవసారి నిర్ణయించిన నిర్ణీత లక్ష్యాల మేరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ కార్యక్రమం విజయవంతం అయింది. ధాన్యం సరఫరా చేసిన రైతులకు ప్రభుత్వం ద్వారా నగదు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయి. ఇదంతా నాణానికి ఒకవైపు, ఇక రెండో వైపు చూస్తే 2,072 ఎకరాల విస్తీర్ణంలో కోసిన ధాన్యంలో కొంతమేరకు ఇతర వ్యాపారులు, రైతులకు అప్పులు ఇచ్చిన వారు తీసుకోగా, ఇంకనూ మిగిలిన 2వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతులు లేవంటూ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. వాతావరణ మార్పులు వారిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. మండలంలో 4,800 మంది రైతులు 12,772 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయగా , ఎకరం ఒక్కింటికి 58 నుంచి 60 బస్తాల వరకు దిగుబడి వస్తుందన్న అంచనాలతో వ్యవసాయ అధికారులు 56 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని అంచనా కట్టారు. తొలి విడతగా 32,500 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధాన్యం సేకరణ లక్ష్యం 43 వేల టన్నులకు చేరింది. ప్రస్తుతం ఆ లక్ష్యం కూడా పూర్తయింది. రైతు సేవా కేంద్రం వద్ద గోనె సంచులు సిద్ధంగా ఉండి, సిబ్బంది అందుబాటులో ఉండి,రవాణాకు వాహనాల ఇబ్బందులు లేకుండా ఉన్నప్పటికీ ధాన్యం సేకరించకపోవడం న్యాయం కాదని వారు అంటున్నారు. రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే ఆందోళన చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాలపై వ్యవసాయ అధికారులను వివరణ కోరగా, మండలంలో ధాన్యం సేకరణ లక్ష్యాలను రెండు విడతలుగా పూర్తి చేశామన్నారు. మూడవ విడత ధాన్యం సేకరణకు అనుమతులు రావాల్సి ఉందని అంటున్నారు.వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ.మండలానికి రూ.లక్ష రాయితీతో రూ.2.20 లక్షల విలువ గల 9 పవర్ టిల్లర్లు మంజూరయ్యాయి అన్నారు. పదివేల రూపాయల రాయితీతో ఒక్కొక్కటి రూ.26 వేల విలువ గల నాలుగు పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేశామన్నారు. రూ.1,000 రాయితీతో రూ.5వేల విలువగల 12 బ్యాటరీ స్ప్రేయర్లు లను పంపిణీ చేసామన్నారు. ఇదేవిధంగా 20 వేల రూపాయల రాయితీ తో ఒక్కొక్కటి 43 వేల విలువగల ట్రాక్టర్ నాగళ్ళను పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు.

# రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే కులగణనకు కేంద్రం ఆమోదం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు పార్లమెంట్‌లో ఎల్‌ఓపి రాహుల్ గాంధీగత 11సం.లుగాడిమాండ్‌చేస్తున్న కులగణన, అనేక సార్లు పార్లమెంట్‌లోన,బయాట అవమానాలకు గురైన భారత సమాజానికి న్యాయమైన హక్కుఅందించాలన్న ఆయనకోరికకేంద్ర మంత్రి వర్గం దేశవ్యాప్తంగా కుల గణన చెయ్యాలన్న నిర్ణయం నిజంగా రాహుల్ గాంధీ విజయంగా భావిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.కుల గణనకోసంకృషిచేసిన రాహుల్‌గాంధికి ఈసందర్భంగా జిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రాజనాల రామ్మోహనరావు శుభాకాంక్షలు తెలిపారు.ఈసమావేశంలో ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, కెఎస్ఎన్ మూర్తి, సేవాదళ్ సుబ్బారావు పాల్గొన్నారు.

# ఘనంగా రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి డాక్టర్ 'లంకా' ఉద్యోగ విరమణ సభ





**– మట్టి పువ్వైన వేళ' అభినందన సంచిక ఆవిష్కరించిన రసరాజు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ) డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా రచయితల సంఘం నిర్వహించిన సాహిత్య కళా ఉత్సవం వైఎంహెచ్ఏ హాల్ నందు గురువారం రాత్రి ఘనంగా జరిగింది. లంకా వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్తల వ్యాసాలతో ప్రచురించిన 'మట్టి పువ్వైన వేళ' అభినందన సంచికను సినీ కవి రసరాజు ఆవిష్కరించారు. సభాధ్యక్షులు ప్రముఖ కవి కొప్పర్తి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ లంకా వెంకటేశ్వర్లు ఒకవైపు ఉద్యోగ రంగంలో పర్వత శిఖర అధిరోహణ చేస్తున్నట్లు ఉన్నత స్థానాలకు చేరుకుంటూనే, మరోవైపు సాహిత్య కళారంగాల్లో రాణించడం,బహుజన ఉద్యమాల్లో పని చేయడం ద్వారా సాహిత్యానికి, జీవితానికి, వ్యక్తిత్వానికి మధ్యన ఉన్న సరిహద్దులు చెరిపివేసి,నలు దిక్కులకు వ్యాపించిన పరిపూర్ణ మానవుడు అని అన్నారు. ముఖ్యఅతిథి ప్రముఖ సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ డా.లంకా బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. డా.అంబేద్కర్ లా ఎలాంటి సహకారం లేకున్నా ఎదిగి సాహితీ లోకానికి,సామాజిక ఉద్యమాలకి వెలుగులిచ్చే రచనలు చేశారన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జి. వి.పూర్ణచందు మాట్లాడుతూ లంకా వారు సాహిత్య కారులను మాత్రమే కాక విమర్శకులను కూడా పిలవడం బావుందని అన్నారు. ప్రముఖ సినీ గేయ కవి రసరాజు మాట్లాడుతూ కవిత్వం ఆకాశాన్ని మాత్రమే కాక మానవ జీవన లోతుల్ని కూడా చూసింది అన్నారు. పేపర్ బాయ్ స్థాయి నుండి అదే పేపర్ లో ఆయన గురించి వార్తలురాసేలా ఎదిగారన్నారు ప్రముఖ సినీ విమర్శకులు యస్వి రామారావు మాట్లాడుతూ ఈ రోజు నుండి వృత్తి పూర్తయ్యింది. ఇకనుండి పూర్తి సమయం ప్రవృత్తి మొదలవుతుంది అన్నారు. అతిధులు కె.వి.సత్యనారాయణ,ఆర్వియస్‌రాజు, లేళ్ళ వెంకటేశ్వ రావు,సుంకర గోపాల్,కానూరిబద్రీనాథ్,కొల్లేటిరవిబాబు,ఆత్రేయ బాబు ప్రసంగించారు. లంకా వెంకటేశ్వర్లు,వరలక్ష్మి దంపతులనుసాహిత్య,కళా రంగాల సంస్థలు,స్నేహితులు,బంధువులుఘనంగాసన్మానంచేశారు.సాహిత్య కార్యక్రమాల్లో భాగంగా ఘంటసాల స్వర పీఠం ఆధ్వర్యంలో షేక్ సుభాని,వై.అర్జున రావు,శ్రీవల్లి,బండారు కృష్ణ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలపాటి నాగేశ్వరావు, వేణుగోపాల్ లూనాని,పెదపాటిరామకృష్ణ,మజ్జి కాంతారావు,బి.జె.పి.పుష్ప రాజు, ముస్తాఫా అలీ,భల్లం సాయిరాజు పాలుగొన్నారు.ఈ సాహితీ,కళా ఉత్సవ కార్యక్రమాన్ని మహ్మద్ ఖాజా వలి, నాగాస్త్ర సమన్వయం చేశారు.

## నేటి నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు



**ఏలూరు, మేజర్ న్యూస్ :** శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ఆర్. ఆర్.పేట, ఏలూరు నగరంలో వేంచేసి యున్న దేవాలయం లో ఈ నెల 3వ తేదీ నుండి 12 వరకు జరుగు త్రిపుష్కరోత్సవ షట్రీంశత్(36వ) వార్షిక నవాహ్నిక బ్రహ్మోత్సవ సహిత చతుర్వేద హవాన ప్రయుక్త విమాన సుదర్శన కలశ ప్రతిష్టా మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎన్. సతీశ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జియరు స్వామి వారి అమృత హస్తములతో ది.9–5–2025న విమాన సుద్దర్శన శిఖర ప్రతిష్టకు చేయునని. 12న ఉత్సవ ముగింపునకు మహా పూర్ణాహుతి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జియారు స్వామి అమృత హస్తములతో 12సోమవారము స్వామి వారి ఉత్సవ పూర్ణాహుతి, మహా కుంభ సంప్రోక్షణ అత్యంత వైభవ ముగా జరుపబడునని ఆయన తెలిపారు.

## నిత్యావసరాల ధరలు అందుబాటులోకి తేవాలి

**– ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు**




**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు పేద ప్రజలైన శ్రామికులకు ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు ప్రభుత్వాలకు ప్రజలకు వారిదిగా ఉంటూ నిత్యవసర వస్తువులు తగ్గించేందుకు ప్రయత్నించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు కోరారు. శుక్రవారం పెంటపాడు మండలంలో పడమర విప్పరు, యానాల పల్లి, పరిమెళ్ళ గ్రామాలలో పని ప్రదేశంలో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ చట్టంలో గ్రామీణ వికాస శ్రామికులతో సమావేశమై వారితో మాట్లాడారు ఇబ్బందులు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో నిత్యవసర వస్తువుల ధరలు పేదలకు అందుబాటు లో తెచ్చే వరకు ప్రభుత్వాలపై శ్రామికులు నిరంతరం పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శ్రామికులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో శారీరక ,మానసిక సమస్యలు

**– ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సుందరమ్మ**



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు బాలికలకు శారీరక, మానసిక పరిస్థితులు సృష్టిస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ భూపతి సుందరమ్మ అన్నారు. మండలంలోని సింగరాయ పాలెంలో కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు ఎదిగే సమయంలో ఎలా ఎదగాలి ,మెలగాలి, చెడు అనార్థాలు, సెల్ఫోన్ వాడకం తదితర బాల్యవివాహల అనర్ధాలు, డ్రాప్ అవుట్ అవ్వకుండా బాగా చదువుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా కార్యదర్శి రోహిణి,వెల్ఫేర్ అసిస్టెంట్ తేజ ,ఆశ వర్కర్ లిల్లీ పుష్పం, అంగనవాడి కార్యకర్తలు రత్నతులసి , సముద్రవేణి , రిబ్కా , కిషోర బాలికలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో అన్నదాతల ఆందోళన

**- వెంకటాపురం రైతు సేవాకేంద్రం వద్ద ధర్నా**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు లక్ష్యం (టార్గెట్ )పేరుతో ధాన్యం కొనుగోలు నిలిపివేయడంతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వెంకటాపురం రైతు సేవా కేంద్రం వద్ద రైతులు, కౌలు రైతులు శుక్రవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. ట్రాక్టర్లు, లారీల్లోకి లోడ్ చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు లక్ష్యం వెంటనే పెంచి రైతుల ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు టార్గెట్ పూర్తి అయిందని కొనుగోలు నిలిపివేయడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ పరిస్థితులు మారడంతో ఏమి జరుగుతుందో తెలియక దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నారని అన్నారు. టార్గెట్స్ పెంచకుండా,గోనెసంచులు ఇవ్వకుండా, రవాణా ఏర్పాటు చేయకపోవడం వంటి చర్యల వలన రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని చెప్పారు. రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని చెప్పి ఈ విధంగా సమస్యలు సృష్టించడం తగదన్నారు. వాహనాలకు ఎక్కించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులు తరలించాలని, కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతలు ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు బైరెడ్డి లక్ష్మణరావు, తిరుమల శెట్టి లీలా మాధవ రాము,అకిరి నాగరాజు,తోట సత్యనారాయణ, తిరుమల శెట్టి జగదీశ్వరరావు, నిమ్మల వాసు, చిన్ని కృష్ణ, సూరంగుల వెంకటేశ్వరరావు,బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి తరలి వెళ్ళిన టిడిపి నాయకులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు వస్తున్న సందర్భంగా జంగారెడ్డిగూడెం నుండి టిడిపి పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కార్యదర్శి తూటికుంట రాము, నాయకులు పెనుమర్తి రామ కుమార్, నంబూరి రామ చంద్రరాజు, అల్లూరి రామకృష్ణ, చిట్టిబోయిన రామ లింగేశ్వరరావు,కంపా రాజేంద్ర,పరిమి సత్తిపండు, కొండ్రెడ్డి కిషోర్, మహంకాళి రామ్మోహన రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు మేడే జెండా ఆవిష్కరణలు




పెదపాడు,మేజర్ న్యూస్ : ఏఐటియుసి మేడే వారోత్సవాల్లో భాగంగా అప్పన వీడు, ఏపూరు, వట్లూరు తదితర పంచాయతీలలో శుక్రవారం ఏ.పీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో రెండవ రోజు మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస డాంగే జిల్లా నాయకులు పి కిషోర్ లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించే బాధ్యత గ్రామపంచాయతీలకే వదిలేయకుండా, 010 పద్దు ద్వారా ప్రభుత్వమే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎందుకంటే మైనర్ గ్రామపంచాయతీలలో తగినంత ఆదాయం లేక కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు వర్తింపచేయాలని అన్నారు.

## బైట్ అకడమిక్ అడ్వైజర్ వెంకట రమేష్‌కు అవార్డు



**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** తమ కళాశాల అకడమిక్ అడ్వైజర్,మెంటార్ పి.వెంకట రమేష్ 'అకడెమిక్ అడ్వైజర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకున్నట్లు బైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏషియా టుడే మీడియా సంస్థఅధ్వర్యంలో న్యూఢిల్లీలోని దిపార్క్ హోటల్లో గురువారం రాత్రి కన్నుల పండుగగా జరిగిన విశ్వ విద్యాసమ్మేళనం-2025లో కేంద్రజలశక్తి మంత్రి వర్యులు రాజ భూషణ్ చౌదరి, ఫిజీ దేశ హై కమిషన్ కౌన్సిలర్ నిలేష్ కుమార్,ఢిల్లీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ చేతుల మీదుగా అకడెమిక్ అడ్వైజర్ ఆఫ్ దిఇయర్' అవార్డును రమేష్ అందుకున్నా రని తెలిపారు. పరిశోధన ఆధారిత కార్యక్రమాలు, అధ్యాపకుల అభివృద్ధి శిభిరాలు,విద్యార్థుల మేధో మధనం,రాబోయే తరాలకు నైపుణ్యాభివృద్ధి విద్య, అకడెమిక్ పబ్లిషింగ్ రంగాల్లో వి.ఆర్.ఎడ్యుకేర్ సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విశేష సేవలందించినందుకు రమేష్ అవార్డు అందుకున్నారని ప్రిన్సిపాల్ వివరించారు. అవార్డు గ్రహీత రమేష్‌ను కళాశాలచైర్మన్అడబాల వెంకటేశ్వర రావు, సెక్రటరీ ,కరస్పాండెంట్ అడ్డాల శ్రీహరి,డీన్ డాక్టర్ కురెళ్ల భాస్కరరావు, హెచ్ఓడిలు, అభినందించారు.

# విద్యార్థులకు క్రీడల స్ఫూర్తి వైపు ఆసక్తిని పెంచాలి




**కైకలూరు, మేజర్ న్యూస్,** ఎస్ వి ఆర్ కె రాష్ట్ర కర్ర సాము పోటీలు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ పోటీల్లో వైజాగ్, శ్రీకాకుళం, కాకినాడ,ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, అనంతపురం, బాపట్ల, మరియు ఏలూరు జిల్లా నుండి 250 కి పైగా క్రీడాకారులు కర్రసాము పోటీలలో పాల్గొన్నారు. మొదటి బహుమతి 20వేలు వడ్డీ బ్రహ్మానంద రావు, ద్వితీయ బహుమతి 15వేలు సానా. వెంకట రామారావు,తృతీయ బహుమతి 10వేలు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి ),నాలుగో బహుమతి 5వేలు జాస్తి వెంకట సత్యనారాయణ (బొంబాయి చంటి), ప్రైజ్ అమౌంట్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ త్రివేణి,పన్నాస పూర్ణచంద్రరావు, అలియాస్ కాళ్లపాలెం బుజ్జి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు లంక రత్న రావు,టిడిపి నాయకులు జక్కుల విజయ్, పడమటిపాలెం సర్పంచ్ సాన మీనా సరస్వతి,కరెస్పాండెంట్ సానా వెంకట రామారావు, కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ కోన కేశవ రావు,ప్రిన్సిపల్ కొండేటి జయ పాండురంగా రావు హాజరు పాల్గొన్నారు. అత్యంత ఆసక్తికరంగా సాగిన ఈ పోటీలలో ఎన్టీఆర్ జిల్లాకు మొదటి బహుమతి 20వేలు ఏలూరు జిల్లా కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి 15వేలు శ్రీకాకుళం జిల్లాకు జిల్లా విద్యార్థులకు తృతీయ బహుమతిగా 10వేలు గుంటూరు జిల్లా విద్యార్థులకు నాలుగో బహుమతిగా 5వేలు రూపాయలు గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కర్ర సాము ప్రెసిడెంట్ సానా మీనా సరస్వతి మరియు సెక్రెటరీ ఏ మధు బాబు, పోటీల్లో పాల్గొని బహుమతి గెలుపు పొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ప్రశంస పత్రాలు మరియు నగదు బహుమతులు అందజేశారు.

## శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు





**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి ఉపవాలయమైన శ్రీ భ్రమరాంబికా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించిన శుక్రవారం ఉదయం శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఘనంగా ఆది శంకరాచార్య నగర సంకీర్తన ఆది శంకరాచార్య జయంతిని పురస్కరించుకొని శంకరాచార్య విగ్రహాలను ప్రత్యేక వాహనంపై నుంచి గ్రామ పురవీధులలో నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు టెంకాయలు సమర్పించే హారతులు ఇచ్చారు.

## పహాల్గామ్ ఉగ్రదాడి భారత సార్వభౌమత్వంపై దాడి : కేబీఆర్ నాయుడు



**భీమవరం,మేజర్ న్యూస్ :** పహాల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని భారత సార్వభౌమత్వంపై జరిగిన దాడిగా భావించాలని కాంగ్రెస్ పార్టీ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ కేబీఆర్ నాయుడు పేర్కొన్నారు. భీమవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పహాల్గామ్ దాడి జరిగిన వెంటనే అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించిన తొలి నాయకుడు రాహుల్ గాంధీనని, ఈ దాడిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదని విమర్శించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దేశానికి అండగా నిలిచిందని స్పష్టం చేశారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై కూడా నాయుడు విమర్శలు గుప్పించారు. రాజకీయ పరిపక్వత లేకుండా పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడాన్ని ఖండించారు. "దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. పాకిస్తాన్ పై మూడు యుద్ధాల్లో విజయం సాధించినది కూడా కాంగ్రెస్ హయాంలో నేనని" అని అన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అంకెం సీతారాం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కాకర రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు స్పెషల్ డిఎస్సి ఇవ్వాలి : మన్యం బంద్





**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు స్పెషల్ డిఎస్సి ఇవ్వాలని కోరుతూ గిరిజన డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మన్యం బంద్ నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యాపారస్తులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ కార్యాలయాలను ముయించి వేశారు. వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు తెల్లం రామకృష్ణ, పోలోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పుడు తీసిన మెగా డీఎస్సీలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతం లో ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబర్ స్వామి దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు తిరు నక్షత్ర ఉత్సవాలు అంగరంగ వైభవం జరుగుతున్నాయి.పరమ పవిత్ర గోదావరి నది తీరం వాసులైన వైష్ణవ సాంప్రదాయ పాటించే 1976 సంవత్సరంలో చెందిన శ్రీ పుప్పాల రమణప్ప నాయుడు శ్రీ పెరంబుదూర్ ఆలయ సంప్రదాయాన్ని పాటిస్తూ నరసాపురంలో శ్రీ ఆదికేశవ ఎంబెరు మానార్ స్వామి వారి దేవస్థానం నిర్మించారు. సుమారు 250 సంవత్సరాల క్రితం భారతదేశంలో మొదటి దేవాలయం శ్రీ పెరంబుదూర్, రెండోది నరసాపురంలో నిర్మించారు. శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు తిరు నక్షత్ర ఉత్సవాల లో భాగంగా తమిళనాడు నుంచి 250 భక్తులు విచ్చేయడం 11 రోజులు స్వామి వారి సేవలు ఉండటం విశేషం.శ్రీ రామానుజుల స్వామివారి ప్రవచనాలు కార్యక్రమం తెలగ కళ్యాణ మండపం నందు జరిగాయి. తమిళనాడు చెందిన భక్తులు భగవత్ రామానుజుల స్వామి వారు గురించి ఆయన జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. ఉత్సవాల ఊరేగింపులో వారు నృత్యం చేశారు. పల్లకి ఉత్సవము, రామానుజల స్వామివారిని సూర్య ప్రభ, చంద్రప్రభ, శేష, గజా, హంస వాహనోత్సవాలు రథోత్సవం తిరువీధులలో ఊరేగింపు వైభవంగా జరిగింది. రామానుజుల స్వామివారి జన్మదిన వేడుక సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.స్వామివారి తిరుమంజనం, పల్లకి సేవ, వేద పండితుల మంత్రోచ్చారణతో అభిషేక అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలకు కర్ణాటక, తెలంగాణ, తమిళ రాష్టం దేశ విదేశాలనుండి భక్తులు రావడం, ఉత్సవాల ఊరేగింపులో వారి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలకి స్థానాచార్యులు కె. వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి మోహన రామాచార్యులు, చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణారావు, కార్య నిర్వహణ అధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్,అర్చకులు, సిబ్బంది టి.వెంకటేశ్వరరావు, రామానుజ చార్యులు భక్తులు పాల్గొన్నారు.

# కిశోర వికాసం కార్యక్రమాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు**



**ఉండి,మేజర్ న్యూస్** వేసవి కిశోర వికాస్ కార్యక్రమం మండల కేంద్రమైన ఉండి పెద్ద పేటలోని అంగన్ వాడి కేంద్రం నందు జ్యోతి ప్రజ్వలన చేసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీహరి నారాయణరాజు మాట్లాడుతూ కిశోర బాలికలకు ఏర్పాటుచేసిన కిషోర్ వికాస కార్యక్రమాన్ని బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి సూపర్వైజర్ బాల కుమారి మాట్లాడుతూ మే నెల రెండో తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు జరిగే వికాస కార్యక్రమంలో 11 నుండి 18 సంవత్సరాలు యుక్త వయసు గల బాలికలు నిపుణులు ఇచ్చే సూచనలు సలహాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి బి సత్యవతి, ఏఎన్ఎం వి. కృష్ణవేణి, కిషోర్ బాలికలు, అంగన్వాడీలు విజయ, చైతన్య, గడి కుసుమ, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 5 నుండి మండల పరిధిలో ఆధార్ మొబైల్ క్యాంపులు

**భీమడోలు,మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఈనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆధార్ నమోదు, నవీకరణ కార్యక్రమాల కోసం ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు.

దీనిలో భాగంగా గుండుగొలను సచివాలయం- 1యూనిట్ ఆధ్వర్యంలో ఐదు ,ఆరవ తేదీలలో ఆగడాల లంక సచివాలయం వద్ద,7,8వ తేదీలలో చెట్టున్నపాడు సచివాలయం వద్దక్యాంపులుఏర్పాటు చేశామన్నారు.పూళ్ళ సచివాలయం-1- యూనిట్ ఆధ్వర్యంలో 5,6వ తేదీలలో పూళ్ళ సచివాలయం,7,8వ తేదీలలో కురెళ్ళగూడెం సచివాలయం వద్దఆధార్నమోదు కార్యక్రమము నిర్వాహ ణకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. భీమడోలు సచివాలయం ఒకటి యూనిట్ ఆధ్వర్యంలో ఐదు ,ఆరవ తేదీలలో భీమడోలు సచివాలయం, 7,8వ తేదీలలో పొలసానిపల్లి సచివాలయం వద్ద నిర్ణీత కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ విషయాలపై బాధ్యులు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని, ప్రజలను చైతన్య పరచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోరారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో శ్రీ వేంకట సాయిబాబా 14వ వార్షికోత్సవ వేడుకలు





**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ వేంకట సాయిబాబా వారి మందిరంలో 14వ వార్షికోత్సవ మహోత్సవాలు మే 2వ తేదీ నుంచి మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరుగనున్నాయి. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు, హోమాలు, హారతులు, అన్నదానాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆలయ నిర్మాణ వ్యవసాపకులు మల్లినీడి తిరుమలరావు (బాబి) తెలిపారు.మే 2వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు బాబా వారి హారతితో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అజస్ర దీపారాధన, మేధినిపూజ, అంకురార్పణ, హారతి, మంత్రపుష్పం వంటి పూజా కార్యక్రమాలు మల్లినీడి తిరుమలరావు (బాబి) జరిగాయి. సాయంత్రం 8 గంటలకు సారె భాస్కర్ బాబు దంపతుల చేతుల మీదుగా సేజ్ హారతి నిర్వహించబడ్డాయి. మే 3వ తేదీ శనివారం: ఉదయం 6:30 నుండి గణపతిపూజ, పంచగవ్యప్రాసన అనంతరం టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి, వసంత విజయలక్ష్మి దంపతుల సమక్షంలో 108 కలశాలతో కలశారాధన, పండ్ల రసాలతో కలశాభిషేకం, ఆవుపాలతో క్షీరాభిషేకం జరగనున్నాయి. అనంతరం వివిధ హోమాలు, లక్ష్మీ గణపతి హోమం, దుర్గా సూక్త హోమం, నవగ్రహ హోమం, మహా మృత్యుం జయ హోమం లాంటి మహా హోమాలు నిర్వహిం చబడతాయి. మధ్యాహ్నం మహాపూర్ణాహుతి అనంతరం సాయంత్రం విశేష నవగ్రహ పూర్వక ఆరాధన జరుగుతుం ది.మే 4వ తేదీ ఆదివారం: చివరి రోజు కార్యక్ర మాల్లో భాగంగా జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు అన్నాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు క్షీరాభిషేకం, కందుల దుర్గేష్ పుష్పార్చన నిర్వహించను న్నారు. మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో హారతి అనంతరం పిప్పళ్ళ ప్రసాద్ బృందం శ్రీ సాయి సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. సాయ ంత్రం 6:30 గంటలకు మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహా వైభవంగా బాబా వారికి పల్లకీ సేవ నిర్వహించనున్నారు. నిర్వాహ కులు భక్తులను ఈ వేడుకల్లో పాల్గొని బాబా వారి దివ్య అనుగ్రహం పొందాలని ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు మల్లినీడి తిరుమలరావు (బాబి) కోరుతున్నారు.

# ప్రభుత్వ విప్ నాయకర్ ఆధ్వర్యంలో అమరావతి సభకు



**మొగల్తూరు,మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమానికి,నియోజకవర్గం నుండి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు బయలుదేరారు. మొగల్తూరు మండలం బండి ముత్యాలమ్మ గుడి దగ్గర నుంచి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంచార్జ్ మేకల సతీష్,జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వనమాల శ్రీనివాస్ బిజెపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం శ్రీనివాస్ జన్మదినం కావటంతో ఆయన నివాసానికి వెళ్లి శాలువతో సత్కరించి, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పద వులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రావూరి ప్రసాద్, మునుకోటి వెంకటేశ్వరరావు,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, ఉపాధ్యక్షులు చింద్రిపు ఉదయ భాస్కర్, పూసల బుజ్జి, గొర్ల కొండా, వరద రామలింగేశ్వర రావు,గన్నాబత్తుల శ్రీనివాస్,నాగళ్ళ కిషోర్, కనకరాజు,ప్రధాన కార్యదర్శి విశ్వ ప్రతాప్, సోమిశెట్టి సత్య భరత్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని కైకరంలో రైతులు ధర్నా

**- ధాన్యం లక్ష్యం పెంచాలి - గోనె సంచులు ఇవ్వాలి**



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పెంచాలి.. రైతులకు గోనె సంచులు ఇవ్వాలి అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం కైకరం వంతెన వద్ద రైతులు,కౌలు రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పేరుతో అన్నదాతలను ఇబ్బందులు గురి చేయడం తగదని అన్నారు. టార్గెట్స్ పూర్తయ్యాయని రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని, రవాణా సౌకర్యం కల్పించడం లేదని చెప్పారు. కోసిన ధాన్యం ఆరుదలకు రావడంతో ఏమి చేయాలో అర్థం కాక కౌలు రైతులు దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నారని చెప్పారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం కుదించడం వలన చివరి దశలో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసూత్రం కన్నారావు, నక్కా వెంకట్రావు, కె. రామారావు, ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి తరలి వెళ్ళిన కూటమి నాయకులు,ప్రజలు





## - ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సారధ్యం

**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** ఆంధ్రుల కల అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని అనే దృఢ సంకల్పంతో పెద్ద ఎత్తున నియోజకవర్గం నుంచి ప్రజలు తరలి వెళ్లడం తనకు ఆనందం కలిగించిందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాజధాని పూర్తి నిర్మాణానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వెళ్లే బస్సులను కామవరపుకోటలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ జెండా ఊపి బస్సులు ప్రారంభించారు. అందరూ జాగ్రత్తగా వెళ్లి జాగ్రత్తగా రావాలని ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు వారిని చూసుకోవడానికి ప్రతి బస్సులో ఒక ఏఎన్ఎం,మహిళా పోలీసు ఉన్నారని తెలిపారు. అలాగే కూటమి నాయకులు వీరిని చూడాలని కూటమి నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య అధికారులు,మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు సుబ్బారావు, మాజీ జడ్పిటిసి గంట సుధీర్ బాబు,మద్దిపాటి నాగేశ్వరరావు కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిశంకరులు పరమశివుని అవతారం : బ్రహ్మశ్రీ జోశ్యుల వెంకట్రామ్





**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** ఆదిశంకరులు చూపిన అద్వైత సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకొని ఆచరించడమే మనకు శ్రేయస్కరమని శివుడు కళా సేవా స్రవంతి గౌరవ అధ్యక్షులు సుభేదార్ తోలేటి సుధీర్ కుమార్ అన్నారు.వనపల్లి బ్రాహ్మణ రామాలయంలో శివుడు కళా సేవా స్రవంతి ఆధ్వర్యంలో ఆది శంకర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ జోశ్యుల వెంకట్రామ్ బ్రహ్మత్వ ంలో ఆదిశంకరాచార్యులు చిత్రపటానికి పూల మాలలువేసి, ప్రత్యేక పూజలను సుధీర్ కుమార్ నిర్వహించారు.జోశ్యుల వెంకట్రామ్ మాట్లాడుతూ జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు సనాతన హిందూమ తాన్ని ఉద్ధరించిన త్రిమతాచార్యుల్లో ప్రథములన్నారు. సాక్షాత్తు పరమ శివుని అవతారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ శంకరుడు అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించి విశ్వ వ్యాప్తి చేశారని చెప్పారు. హిందూ ధర్మ పరిరక్షణకు శ్రీ శంకరాచార్యులు చేసిన కృషిని, శంకర జయంతి ఉత్సవ విశేషాలను వివరించారు.భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శివుడు కళా సేవా స్రవంతి సభ్యులు తోలేటి సత్య సూర్యనారాయణ (టి.ఎస్),ప్రహరాజు గౌరీశంకర్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల పనివార్లకు సేవా సంస్థలకు కార్మిక చట్టాలపై అవగాహన






## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు దుకాణాల నందు పనిచేసే పనివార్లకు స్వచ్ఛంద సంస్థలకు కార్మిక చట్టాల పైన అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ దుకాణాలలో,సంస్థలలో లేదా కర్మాగారాల్లో బాలలతో పని చేయించ రాదని స్పష్టం చేశారు.నేటి సమాజంలో అక్కడక్కడ బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతుందని చాలా దురదృష్టకర సంఘటన అని సమాజం సమిష్టిగా నిరోధించాలని సూచించారు.

అలాగే దుకాణాలలో కాని సంస్థల్లో గాని పనిచేసే కార్మికులకు పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా వేతనాలు చెల్లించాలని అలాగే పనివార్లకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ప్రతి కార్మికులు తమ యొక్క వివరాలను ఈ-శ్రామ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని తద్వారా సంక్షేమ పథకాలను పొందటం సులభతరం అవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ లేబరు అధికారి గోపాలకృష్ణ, రమణ,న్యాయవాది పి.రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణంలో దళితులకు అవమానం

### - స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌ను విస్మరించిన ప్రభుత్వం



**అమరావతి/ఏలూరు, మేజర్ న్యూస్ :** అమరావతి పునర్నిర్మాణంలో దళితులకు అవమానం సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ను వేదిక మీదకు పిలవ పోవటం నీతిమాలిన చర్య ప్రోటోకాల్ ఉల్లంఘన అని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని అభివృద్ధి వికేంద్రీకరణకు పూర్తిగా నష్టం జరుగుతుందని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టలేదని అన్నారు.గత ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు అమరావతి ప్రాంతంలో 53వేల ఇళ్ల పట్టాలిస్తే ఆ పట్టాలకు అతీ గతి లేదని,53 వేల ఇళ్ల పట్టాలులో ఇల్లు నిర్మాణం జరిగితే అమరావతిలో వేల మంది తో పెద్ద సిటీగా తయారవుతుందని అలాంటి నిర్మాణాలు జరగలేదని అన్నారు. అభివృద్ధి అంటే బిల్డింగులు, బొలెరోలు కాదని పేదల జీవితాల్లో వెలుగని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాద్రావు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాక్షాత్తు చంద్రబాబు నాయుడు రైతులు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపో యారని అమరావతి రైతులను మోసం చేయటమే చంద్రబాబు నాయుడు మహాకూటమి నైజం అని రుజువై పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత జేఏసీ స్థానిక కార్యాలయంలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు ఇందుపల్లి సుభాషిణి,యూపూరి ఆదం పాల్గొన్నారు.

## జెండా ఊపి బస్సును ప్రారంభించిన కన్నెగంటి రూత్ కళ




**ఉండి,మేజర్‌న్యూస్ :** అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ సభకు ఉండి మండలం ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామం నుండి టిడిపి శ్రేణులతో వెళుతున్న బస్సుకు ఉండి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్ కళ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు నాయకత్వంలో ఉండి నియోజకవర్గం నుండి ఉమ్మడి కూటమి నాయకులు భారీ సంఖ్యలో అమరావతి వెళ్లడం జరుగుతుందని గత ప్రభుత్వం అమరావతిని నిర్లక్ష్యం చేసి మూడు రాజధానులు అంటూ ఐదు సంవత్సరాలు కాలం గడిపిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధానిలో నిలిచిపోయిన పనులను పునః ప్రారంభించడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ రావడం ఎంతో ఆనందమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామ సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, ఉప సర్పంచ్ ఎం. సత్యనారాయణ, ఎన్ ఆర్ పి గ్రామ పార్టీ కార్యదర్శి బురిడీ సురేష్ బాబు సీనియర్ నాయకుడు యాడంగి ఏసు, పంచాయతీ కార్యదర్శి జివిటి నాయుడు, గురువెల్లి బాబూరావు, మునుకోలు ఆనందరావు, బురిడి లోకంధం మునుకోలు గోపాలం, బురిడి శ్రీరాములు, తదితర నాయకులు అమరావతి ప్రధాని నరేంద్ర మోడీ సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.

## బడేటి సారధ్యంలో భారీ సంఖ్యలో తరలిన కూటమి నేతలు





**ఏలూరుమేజర్‌న్యూస్ :** అమరావతి పున ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఏలూరు నుంచి బయలుదేరుతున్న బస్సులను జండా ఊపి ప్రారంభించిన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఏలూరు నియోజకవర్గం నుండి ఆయన సారధ్యంలో భారీ సంఖ్యలో బస్సులు,కార్లలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# యుక్త వయస్సు బాలికల కోసం వేసవి శిక్షణ

## - కిశోరి వికాసంపై పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్‌కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడు తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం,రుతుపరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, రక్షణ అంశాలు,బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం వంటి అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల సంరక్షణ కు అవసరం అయిన టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం,స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధి కారం,లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం,శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడీ,సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశాలు శుక్రవారం అన్ని సచివాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటి కి మెంబర్ కన్వీనర్‌గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. కార్య క్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి.శారద, జిల్లా బాలల సంరక్షణా అధికారి డాక్టర్ సి హెచ్.సూర్య చక్రవేణి, డిపిహెచ్ఎన్ఓ జ్యోతి, పిడి ఆఫీస్ ఈవో వి.మల్లిక,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ రాజు,డిసిపియు సిబ్బంది జాహ్నవి, సునీత, మాధవి, రాజ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు తరలి వెళ్ళిన కూటమి శ్రేణులు

## - శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సారధ్యం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సారధ్యంలో అమరావతి రాజధాని పునః ప్రారంభ పనులు ప్రారంభించ నున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు కైకలూరు నియోజకవర్గం నుండి వేలాదిమంది కూటమి శ్రేణులు పాల్గొనున్నారు. జెండా ఊపి బస్సులను ప్రారంభించిన కూటమి నాయకులు ఈ సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేఅవకాశంరావడం సంతోషక రమని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బస్సులలో ప్రయాణించే వారి అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆహారపానియాలు వైద్య సహాయంతో అన్ని ఏర్పాట్లు చేసినారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బస్సులలో ప్రయాణం చేసే వారికి ఎటువంటి అలసటనీరసం రాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు వెళ్లే ప్రజలందరూ సభను విజయవంతం చేసి సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అడవి కృష్ణ,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,బూరుబోయిన శ్రీనివాసరావు,జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) బిజెపి నాయకులు పెరిచర్ల ప్రసాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో రాజధానికి తరలిన కూటమి నేతలు,కార్యకర్తలు

## - జెండా ఊపి బస్సులు ప్రారంభించిన విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం నుండి బయల్దేరిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.ఆయన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజధాని అమరావతికి బయలుదేరిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు. బస్సులతో ర్యాలీగా వెళుతున్న కార్యకర్తలు నాయకులకు బొలిశెట్టి జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శుక్రవారం అమరావతి పునః ప్రారంభ శంకుస్థాపనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ అమరావతి సభను జయప్రదం చేసేందుకు సుమారు 3వేల మంది కూటమి నాయకులు,కార్యకర్తలు ప్రధాని సభను విజయవంతం చేసేందుకు తరలి వెళ్లడం శుభపరిణామం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్ర క్యాపిటల్ అమరావతి ను దేశంలోనే అగ్రగామి క్యాపిటల్ సిటీగా తీర్చిదిద్దాలన్న ఆయన కోరిక నెరవేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల బాబి, అడపా ప్రసాద్, వర్తనపల్లి కాశి, కసిరెడ్డి మధులత,రుద్ర రమేష్,తోటరాజ,పట్నాల రాంపండు,దత్తు ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తాడేపల్లిగూడెం ఎమ్మార్వో, సునీల్, పెంటపాడు మండలం ఎమ్మార్వో సీతారత్నం, గుండు మోగుల సురేష్,చేపల రమేష్,పిడుగు బ్రదర్స్,అడబాల నారాయణమూర్తి, రామిశెట్టి సురేష్,పాలూరి వెంకటేశ్వం రావు ,గొర్రెల శ్రీధర్,అడ్డగర్ల సూరి,మద్దాల మణికుమార్,ముఖేష్, రాము గాని సత్యనారాయణ, దువ్వ శ్రీనివాస్, మైలవరపు రాజేంద్రప్రసాద్,గట్టెం నాని,కాళ్ళ గోపి,తదితరులు పాల్గొన్నారు.

# జెడ్‌పి యాజమాన్యంలో వివిధ కేడర్లకు పదోన్నతులు

## - ఉత్తర్వులు అందజేసిన జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పరిధిలో అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అందజేశారు. ముగ్గురు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుకు యంపిడివోలుగా, సీనియర్ అసిస్టెం ట్లుకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ కల్పించారు.ఇప్పటి వరకు జడ్పీ ఛైర్పర్సన్ గా బాధ్యతలు తీసుకొన్నప్పటి నుండీ నేటి వరకు 24 మంది అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ పదోన్నతి పొందిన అభ్యర్థులను హృదయపూర్వకంగా అభినందించి, ప్రజ లకు అత్యంత నిబద్ధతతో, ధర్మబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గౌరవంగా చేపట్టడం ద్వారా ప్రజా సంక్షేమాన్ని పెంపొందించగలిగే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో వారు తమ విశేషమైన పాత్రను పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ,ప్రజలకు ఉత్తమ సేవలను అందించేందుకు అన్ని విధాలుగా శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు ,పదోన్నతులు పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించి, తీర్థాన్ని అందజేశారు. అనంతరం ఆలయ ఆశీర్వచన మండపము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆశీనులను చేసి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంలో ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, వేద పండితులు, దేవాలయం సిబ్బంది నల్లం లోకనాదం, దేవాలయం ఇన్స్పెక్టర్ యు.రామకృష్ణ, వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అమరావతి వెళుతున్న పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే చింతమనేని ఆత్మీయ ఆతిథ్యం



**పెదవేగి/అమరావతి,మేజర్ న్యూస్ :** మరోసారి తన ఆత్మీయ ఆతిథ్యంతో శభాష్ అనిపించు కున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. అమరావ తిలో ప్రధాన మంత్రి మోదీ పర్య టనకు దెందులూరు నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలి వెళ్లిన కూటమి శ్రేణులు,ప్రజలు. తన నియోజకవర్గ ప్రజల సౌకర్యం కోసం మార్గం మధ్యలో గన్నవరం వద్ద గల ఎస్ఎం కన్వెన్షన్ హాల్‌లో వేలాది మందికి భారీ స్థాయిలో భోజన ఏర్పాట్లుతో పాటు,వేసవి దృష్టా త్రాగునీరు,శీతల పానియాలు ఏర్పాట్లు చేశారు. స్వయంగా ఆయన భోజనాలు వడ్డిస్తూ,మరోవైపు శీతల పానీయాలు అందిస్తూ తన నియోజకవర్గ ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మరోసారి ప్రజలందరి అభిమానాన్ని చింతమనేని చూరగొన్నారు.